
మహబూబాబాద్ రూరల్: మాజీ మంత్రి క్యాంపు ఆఫీస్‌లో కేక్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మహబూబాబాద్ రూరల్: ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్


ఇనుగుర్తి : కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


డోర్నకల్ గాంధీసెంటర్‌లో కేక్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


గూడూరు: కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కొత్తగూడ : గుంజేడు ముసలమ్మ దేవాలయంలో కేక్ తినిపించుకుంటున్న నేతలు


బయ్యారం: కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


గార్ల: కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకులు


తొర్రూరు: కేక్ తినిపించుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు


నెల్లికుదురు: బీఆర్‌ఎస్ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న నాయకులు


మరిపెడ: వాల్యతండాలో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న తండా ప్రజలు


నర్సింహులపేట: విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న నాయకులు


దంతాలపల్లి: కేక్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


పెద్దవంగర: కేక్‌కట్ చేస్తున్న బీర్‌ఎస్ నాయకులు



చిన్నగూడూరు : కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు జరుపుతున్న నాయకులు


బయ్యారం: మొక్కనాటుతున్న కేసీఆర్ అభిమాని నాగేశ్వరరావు


నర్సింహులపేట: పెద్దముప్పారంలో..


కురవి: తెలంగాణ తల్లి సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో మొక్కలు నాటుతున్న రామ్మోహన్‌రెడ్డి

# అధినేతకు జన దీవెన

- ఘనంగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు
- కేక్‌లు కట్ చేసి.. మిఠాయిలు, పండ్లు పంచిన నేతలు
- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు
- మొక్కలు నాటి అభిమానాన్ని చాటుకున్న ప్రజలు

ఉద్యమనేత, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్‌ఎస్ అధినేత, పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలిపిన జన నాయకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో కేక్‌లు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కేసీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. సంబురంగా పటాకులు పేల్చి పండుగలా పుట్టిన రోజును జరుపుకున్నారు. కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి స్వర్ణయుగమని, సబ్బండ వర్గాల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, మళ్లీ సారు పాలననే ప్రజలు కోరుకుంటున్నారని పలువురు నేతలు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

### మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం, ఫిబ్రవరి 17 : కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల్లోనే ప్రజల్లో విశ్వాశాన్ని కోల్పోయిందని, కష్టపడి పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం బీఆర్‌ఎస్‌దేనని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సుమారు వెయ్యిమందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు సాగు నీరు, విద్యుత్ అందించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. మంత్రులు ఎవరూ సీఎం మాటవినడం లేదని, అందరూ సీఎం కుర్చీ కోసమే చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇచ్చి రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అందించాడని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేశ్, మండల అధ్యక్ష కార్యదర్శులు మహ్మద్ నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రవీందర్‌గౌడ్, రమేశ్, సట్ల వెంకన్న, వీరూనాయక్ పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

### బోధన తీరుపై అసంతృప్తి

బయ్యారం, ఫిబ్రవరి 17: మండలంలోని ఇస్లాపురం ఆశ్రమ పాఠశాల(వసతి గృహం)ను కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, మరుగుదొడ్లు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. మెనూ పక్కాగా అమలు చేయాలని, నాణ్యమైన ఆహారాన్ని వెంటవెంటనే తయారుచేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ క్రమంలోనే స్టడీ అవర్‌లో ఉన్న విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ బోధన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టడీ అవర్ డ్యూటీకి సంబంధించిన టీచర్లు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట హెచ్‌ఎం కోటయ్య,వార్డెన్ వాల్య ఉన్నారు.

### విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గూడూరు : సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం మండలంలోని దామరవంచ గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్, గూడూరులోని పూలే పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాల, వంటగదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు అందిచాలన్నారు. సుచికరమైన, నాణ్యమైన, ఆహారం మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి ఉన్నారు.


బయ్యారం: విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

## వందశాతం ఉత్తీర్ణత లక్ష్యం

తొర్రూరు, ఫిబ్రవరి 17 : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఎంఈవో బుచ్చయ్య, ఎస్‌వో శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.


కస్తూర్బా పాఠశాలను పరిశీలిస్తున్న డీఈవో

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కురవి : మండల కేంద్రంతోపాటు అయ్యగారిపల్లి, నల్లెల్ల, తిరుమలాపురం, చింతపల్లి గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యగారిపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా కరెంటు నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పురుగు మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

కురవి, ఫిబ్రవరి 17: పురుగు మందు తాగి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని నేరడ శివారు బాల్యతండాలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బాల్య తండాకు చెందిన బాదావత్ రాములు(70) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. నొప్పి తీవ్రం కావడంతో ఈ నెల 2న ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కురవి ఎస్సై సతీశ్ తెలిపారు. రాములుకు ఇద్దరు కుమారులు, భార్య బాజు ఉన్నారు.

## రాష్ట్రస్థాయికి విద్యార్థుల ఎంపిక

డోర్నకల్ :డోర్నకల్ సెయింట్ ఆగ్నేశ్ హైస్కూల్ విద్యార్థులు మాలోత్ రతన్‌సింగ్ 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్‌లో వాంకుడోత్ సింధు 100, 600 మీటర్లు పరుగుపందెంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి కరస్పాండెంట్ ఆంథోనీ, ప్రిన్సిపాల్ హెలెన్ రాణి సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు.

## పేద కుటుంబానికి గ్రామస్తుల సాయం

గూడూరు : మండలంలోని అయోధ్యపురం గ్రామానికి గుండెపాక సుగుణ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా, ఆమె కొడుకు, కూతురు అనాథలయ్యారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న వీరికి గ్రామస్తులు కొంతమంది కలిసి రూ.40వేలు సమకూర్చి, సోమవారం సుగుణ కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కంకటి ముక్తీశ్వర్, భీమగాని యాదగిరి, పొగాకు వెంకటేశ్వర్లు, దుగ్గి సారంగం, మంగయ్య, రమేశ్, వంశీ, సుధాకర్, అనిల్ పాల్గొన్నారు.

## బీసీ వాదాన్ని గెలిపించుకోవాలి

కురవి, ఫిబ్రవరి 17 : బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కులగణన రీ సర్వే చేయడం అభినందనీయమని హిందూ మహాసభ వ్యవస్థాపకుడు బత్తుల సిద్ధేశ్వర్, సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. హిందూ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ సమరయోధుల గ్రామాలను కలుపుతూ హైదరాబాద్ గోల్కొండ కోట నుంచి వరంగల్ కోట వరకు సుమారు 800 కిలోమీటర్ల పాదయాత్రను ఆదివారం పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు. హిందూమహాసభ నాయకులకు మానుకోట జిల్లా బీసీ నాయకులు కొండబత్తుల యాదగిరి, డాక్టర్ రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో సిద్ధేశ్వర్ టీంకు ఘనస్వాగతం పలికి, సత్కరించారు. బీసీల దళపతి–తన జీవితాంతం బీసీల కోసం జీవితాన్ని అంకితం చేసిన సాంబశివరావు రచించిన బీసీ మ్యానిఫెస్టో అనే గ్రంథాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ నాయకులు ఆంజనేయులు, తిరుపతి, మహేశ్, చైతన్య, శంకర్, జయమ్మ, మౌనికతోపాటు మానుకోట బీసీ నాయకులు నారాయణ, సాయన్న పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్టు అందజేత

గార్ల, ఫిబ్రవరి 17: మర్రిగూడెంలోని వాలీబాల్ క్రీడాకారులకు సోమవారం మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కిట్ అందజేశారు. యువకులు క్రీడల్లో రాణించి, గ్రామానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే యాకూబ్‌పాషా, బాబులాల్ నాయక్, వీరస్వామి, నహీం, శాంతికుమార్, సురేశ్, జయంత్ పాల్గొన్నారు.

## ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలి

గార్ల :బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ సంజీవరావుకు వినతి పత్రం అందజేశారు. ఉక్కు కర్మాగారంతో ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రాగం రమేశ్, నరసింహ రావు, భీముడు పాల్గొన్నారు.

## సర్కిల్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

నెల్లికుదురు : నెల్లికుదురు మండల కేద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సర్కిల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మదన్ కోరారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేశారు.

## 20న చలో హైదరాబాద్

నెల్లికుదురు : ఆరు గ్యారెంటీలు తక్షణమే అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఇరుగు నాగన్న, అనిల్ కోరారు. ఈ మేరకు సోమవారం మండలకేంద్రంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలకుంట్ల ఎల్లయ్య, రామోజీ, ఉప్పలయ్య, బాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం

నెల్లికుదురు : రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, మహిళలకు ఏడాదికి రూ.12వేలు, కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహిళలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, భూక్యా బిచ్చానాయక్, లింగన్న, వెంకన్న పాల్గొన్నారు.

## దిగజారుడు వైఖరి మానుకోవాలి

నర్సింహులపేట : బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయలేమని కేంద్రమంత్రి అనడం బీజేపీ దిగజారుడు వైఖరికి నిదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అల్వాల వీరన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బయ్యారంలో నాణ్యమైన ఇనుము లేదని కుంటి సాకులు చెప్పడం తెలంగాణకు అన్యాయం చేయడమేనన్నారు. వేల ఎకరాల్లో ఖనిజ సంపద ఉందన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే 30వేల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. పరిశ్రమ కోసం పెద్దఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో రామేశ్వరం, శ్రీనివాస్, మోహన్, మల్లయ్య, సర్వన్, వెంకట్రాంనర్సయ్య, యాకూబ్ పాల్గొన్నారు.

## ఎస్‌ఏ మార్కుల పరిశీలన

కొత్తగూడ, ఫిబ్రవరి 17 : కొత్తగూడ మండలం గాంధీనగర్‌లోని టీడబ్ల్యూ రెసిడెన్షియల్, గంగారం బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో పదో తరగతి ఎస్‌ఏ మార్కులను సాధిరెడ్డిపల్లి పాఠశాల హెచ్‌ఎం కల్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు నెల్లుట్ల భాస్కర్, నమిండ్ల సుమన్ సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయులు శ్రీలత, రజిత, భార్గవి, నాగజ్యోతి, రమణి, మమత, జ్యోతి, గంగారం బాలికల ఆశ్రమోన్నత పాఠశాల హెచ్‌ఎంలు కాంతారావు, పాపారావు, రమేశ్, యాకలక్ష్మి, వెంకటలక్ష్మి, సాంబయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహిస్తున్న కంటిపరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో జిల్లాలో విద్యార్థులు 970 మందికి కంటి పరీక్షలు చేశామని, అందరినీ చెక్‌చేసి అవసరమైన వారికి వెంటనే కంటి అద్దాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వెం కటరాములు, కుమార్, ప్రతాప్, హర్షవర్ధన్, బాలాజీ, రామకృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I **THOUTAM BHAGYALAKSHMI** (Old Name) H.No. 2-10-206, Kummariwada, Near Pingili College, Waddepally, Hanumakonda Dist. T.G., have changed my name from THOUTAM BHAGYALAKSHMI to **THOUTAM BHAGYA LAXMI** (New Name) W/o **THOUTAM RAMBABU.**

NTW-6555

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565